Place :

మహారాజశ్రీ శ్రీ గౌరవనీయులైన .................. స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారికి

.............................. మండలం.................................. గ్రామస్తుడైన

Sri s/o

Age: Caste : వృత్తి :

అయ్యా,

............... న మరొక గ్రామం / ..................................... నుండి కొంతమంది వ్యక్తులు మా ఇంటి వద్దకు వచ్చి లౌడ్ స్పీకర్లతో మా యొక్క మనోభావాలు దెబ్బతిసే విధంగా హిందూ దేవి దేవతలను విమర్శిస్తూ శబ్ద కాలుష్యంతో మాకు మనోవేదనకు గురి చేశారు.

హిందువులైన మా మనోభావాలు దెబ్బ తీసే విధంగా మేము నమ్ముకున్న, తర తరాలుగా పూజిస్తున దేవి దేవతలు కేవలం రాయి మాత్రమే, అవి మిమ్మల్ని రక్షించ లేవు, యేసు క్రీస్తు ఒక్కడే నిజమైన రక్షకుడు, ఆయనను రక్షకుడిగా అంగీకరించకపోతే నరకాన్ని వెళతాము అని చెప్పారు.

ఇంతటితో ఆగకుండా మైక్ లౌడుస్పీకెర్ సహాయం తో పెద్ద ఎత్తున చప్పుడు చేసుకుంటూ, ధ్వని కాలుష్యం సృష్టిస్తూ, ప్రశాంతంగా జీవించే మా ప్రాథమిక హక్కులకు భంగం కలిగించారు.

వొచ్చిన . . . . . . . . . . . . .. . . . . ..... వారితో ఎంత వేడుకున్న వారు తమకు రాజ్యాంగం మత ప్రచార స్వేచ్ఛ ఇచ్చిందని, ఆర్టికల్ 25 నుంచి 28 దాకా చదువుకోండి అని దురుసుగా సమాధానం ఇచ్చారు.

ఈ విషయంలో  మేము వారికి రాజ్యాంగంలోని మత ప్రచార హక్కు, వివిధ ఉన్నత న్యాయస్థానాలు,అత్యోన్నత న్యాయస్థానాల తీర్పులన్ని  ఈ కింది విదంగా ఉన్నాయి అని వివరించాము.

1) మత ప్రచార హక్కు రాజ్యాంగంలోని ఇతర ప్రాథమిక హక్కులకు లోబడి ఉంటుంది. మత ప్రచార హక్కు వాడుకునే క్రమంలో ఇతరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించరాదు. దేశంలో అమలులో ఉన్న ఇతర చట్టాలను ఉల్లంఘించరాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25  మత ప్రచార హక్కు ' ప్రజా శాంతికి, నైతికతకు మరియు ఆరోగ్యమునకు మరియు ఇతర నిబంధనలకు లోబడి" ఉంటుంది.

2) ఏ మతం లేక తపరమైన తెగ లౌడ్ స్పీకర్లను లేక అటువంటి పరికరాలు ఉపయోగించి ప్రార్ధనలు, ఆరాధన లేదా మతపరమైన పండుగలను జరుపుకోవడం తమ మతంయొక్క అంతర్భాగం అని, ఆర్టికల్ 25 ప్రకారం ఈ హక్కు సంరక్షించబడుతుంది అని దావా చెయ్యటానికి వీలు లేదు.

(Church Of God (Full Gospel) In ... vs K.K.R. Majestic Colony Welfare ... on 30 August, 2000

(2000) 7 SCC 282 )

3) ఆర్టికల్ 19 (1) (a) కిండి లౌడ్ స్పీకర్లు, లేక అటువంటి పరికరాలు ఉపయోగించే  ప్రాథమిక హక్కు లేదు.

4) చట్టం విధించిన పరిమితులు, సంబంధిత అధికారుల చేత ఎటువంటి అనుమతులు లేకుండా లౌడుస్పీకెర్, మైక్ ఉపయోగించటం ధ్వని కాళయుష్య నియమ నిబంధనలకు విరుద్ధం.

(Government of Andhra Pradesh – Noise Pollution - - Noise Pollution (Regulation and Control) Rules, 2000 under Environment (Protection) Act, 1986 – ENVIRONMENT, FORESTS, SCIENCE & TECHNOLOGY (ENV) DEPARTMENT G.O.Ms.No. 172  Dated: 12-10-2010)

5) ధ్వని కాలుష్య నిబంధనల పరిమితిని మించి లౌడ్ స్పీకర్ వాడటం అనేది  పౌరులకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఇచ్చిన ప్రశాంతముగా, ఏకాంతముగా జీవించు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా, పౌరులు తాము కోరుకోని వాటిని వినాల్సిన ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తుంది.

(2005: Supreme Court of India In Re: Noise Pollution Union of India vs on 18 July, 2005:

Justice(s) Lahoti & Bhan. Reference number (2005) INSC 356)

6) లౌడ్ స్పీకర్ల సహాయంతో తన ప్రసంగం యొక్క ధ్వనిని విస్తరించడం ద్వారా శబ్దాన్ని సృష్టించే ప్రాథమిక హక్కు ఉంది అని ఎవరు వాదించలేరు. ఒకరికి మాట్లాడే హక్కు ఉండగా, ఇతరులకు వినే హక్కు లేదా వినడానికి నిరాకరించే హక్కు ఉంటుంది. వినడానికి ఎవరూ బలవంతం చేయలేరు. లౌడ్ స్పీకర్ ఉపయోగించి ఇతరుల చెవులలో లేదా మనస్సులోకి తన మాటలను బలవంతంగా వినిపించే హక్కు తనకు ఉందని ఎవరూ చెప్పలేరు. ఎవరూ శ్రవ్య ఆక్రమణకు పాల్పడలేరు. ఎవరైనా తన ప్రసంగ పరిమాణాన్ని కృత్రిమ పరికరాల సహాయంతో అసహ్యకరమైన స్థాయికి పెంచుకుని వ్యక్తులు ఇష్టపడని శబ్దాన్ని వినడానికి బలవంతం చెయ్యటమంటే అది ఆర్టికల్ 21 ద్వారా వ్యక్తికి శాంతియుతమైన, సౌకర్యవంతమైన మరియు కాలుష్య రహిత జీవన హక్కు ఉల్లంగిచటమే.

పై విషయాలను పరిగణలోకి తీసుకుని ప్రశాంతంగా జీవిస్తున్న మాకు ఇబ్బంది కలిగించటం, శాంతి భద్రతకు భంగం కలిగించటం, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టటం, ధ్వని కాలుష్య నిబంధనల ఉల్లఘనకు పాలుపడిన

వ్యక్తుల పై మా ఫిర్యాదు నమోదు చేసి మాకు తగు న్యాయం చేయవల్సిందిగా కోరుకుంటున్నాము.